'ఎటిఎస్'లో చేతివాటం

ఎఫ్‌సిల జారీకి ప్రయివేట్ ఏజెన్సీ అదనపు వసూళ్లు

డబ్బులిస్తే తప్పుడు ఫిట్‌నెస్ జారీ

రవాణా శాఖ అధికారుల పర్యవేక్షణ కరువు

వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీకి ఏర్పాటు చేసిన ఆటోమేటెడ్ టెస్టింగ్ సెంటర్ (ఎటిఎస్)లో ఏజెన్సీ నిర్వాహకులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఎఫ్‌సిల జారీకి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు. డబ్బులిస్తే తప్పుడు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎటిఎస్‌ను రద్దు చేసి ఆర్‌టిఓ కార్యాలయం ద్వారానే ఎఫ్‌సిలు జారీ చేయాలన్న డిమాండ్ వ్యక్తం అవుతోంది...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

వాహనాల ఫిట్‌నెస్‌లను గతంలో ఆర్‌టిఓ కార్యాలయాల్లో జారీ చేసే వారు. ఆ పనిని ఆటోమేటెడ్ టెస్టింగ్ సెంటర్ (ఎటిఎస్) పేరుతో ప్రభుత్వం ప్రయివేట్ ఏజెన్సీని కట్టబెట్టింది. జిల్లాలో చిన్నటేకూరు సమీపంలో వసుధ ఇండస్ట్రీస్ అనే సంస్థ ఆ సెంటర్‌ను నిర్వహిస్తోంది. ఆ కేంద్రం అవినీతికి కేరాఫ్‌గా మారిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీలో ఏజెన్సీ నిర్వహకులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీ కోసం నిర్ణయించిన రుసుము కన్నా అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీకి ఆటో, కారు వంటి వాహనాలకు రూ.860 నుంచి రూ.920 రుసుము వసూలు చేయాలి. లారీలు, స్కూల్ బస్సులు, ఇతర బస్సులకు ఫిట్‌నెస్ టెస్ట్ ఫీజు రూ.వెయ్యి, సర్టిఫికెట్ జారీ కోసం రూ.200, సర్వీస్ ఛార్జ్ రూ.120తో కలిపి మొత్తం రూ.1320 చెల్లించాల్సి ఉంది. నిర్ణీత రుసుం కాకుండా ఆటోల కోసం రూ.600 అదనంగా వసూలు చేస్తున్నారు. కార్లకు రూ.1200, 10 టన్నుల లోపు లారీలకు రూ.3200, పది టన్నుల పైన ఉన్న లారీలకు రూ.3500 అదనంగా వసూలు చేస్తున్నారు. భారీ వాహనాలకు రూ.10 వేల వరకూ వసూళ్లకు పాల్పడుతున్నారు. వాహనాల కేటగిరిని బట్టి రేటు కట్టి మరీ లంచాలు నిర్ణయిస్తున్నారు. అదేమంటే ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. అక్రమ వసూళ్ల విషయాలను కొందరు వాహనదారులు రవాణా అధికారుల దృష్టికి తీసుకొస్తున్నారు. గతంలో రవాణా శాఖ పరిధిలో వాహనాల ఫిట్‌నెస్‌లను విజయ వంతంగా చేయించటానికి మధ్యవర్తులుగా ఎవరైతే పనిచేసేవారో వారే ఇప్పుడు ఎటిఎస్ కేంద్రాల్లోనూ చక్రం తిప్పుతున్నారు. వాహనాలకు నల్లటి పొగ వస్తే ఇంజన్ సమస్య ఉన్నట్టుగా భావించాల్సి ఉంటుంది. ఈ నల్లటి పొగ సమస్యను ఏటీఎస్ కేంద్రాల్లోనే సరిచేసి ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఇస్తున్నారు. దీనికోసం లంచాలు డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ డబ్బు ఇవ్వకపోతే పలు కారణాలు చూపి ఫిట్‌నెస్‌లు చేయకుండా కాలాతీతం చేస్తున్నారు. అదేమంటే చాలా వాహనాలకు ఫిట్‌నెస్ చేయాల్సి ఉందని తప్పించుకుంటున్నారు. అదే వారు అడినంత ముట్టజెబితే సక్రమంగా లేని వాహనాలకు కూడా తప్పుడు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. ఎటిఎస్ కేంద్రం చేతివాటం వ్యవహారం తెలిసినా రవాణా శాఖ అధికారులు పట్టీపట్టనట్లు ఉండటంపై తీవ్ర ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారులకు కూడా మామూళ్లు అందుతుండటం తోనే వారు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

ఆర్‌టిఓ కార్యాలయాల ద్వారానే ఎఫ్‌సిలను జారీ చేయాలి

ఎటిఎస్ కేంద్రం అవినీతికి కేరాఫ్‌గా మారింది. ప్రభుత్వం నిర్ణయించిన రుసుం కన్నా ఏజెన్సీ నిర్వహకులు అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇది ఆటోలు నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్న ఆటో కార్మికుల పాలిట భారంగా మారింది. ఎటిఎస్ సెంటర్లను రద్దు చేసి ఆర్‌టిఓ కార్యాలయాల ద్వారానే ఫిట్‌నెస్ సెంటర్లను జారీ చేయాలి.

- దూదెకొండ కుమార్, ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు.

మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యం

- ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చేలా చర్యలు

- ప్రజాశక్తితో ఎపిపిటిడి ప్రాంతీయ అధికారి టి.శ్రీనివాసులు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ (ఎపిపిటిడి) జిల్లా ప్రాంతీయ అధికారి (ఆర్‌ఎం) టి.శ్రీనివాసులు తెలిపారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేలా చర్యలు చేపట్టామన్నారు. ప్రజాశక్తితో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు...

జిల్లాలో మొత్తం ఎన్ని బస్సులు ఉన్నాయి?

ఆర్‌ఎం : కర్నూలు జిల్లా పరిధిలో ఐదు డిపోలలో మొత్తం 548 బస్సులు ఉన్నాయి. అందులో స్టార్ లైనర్ 7, నైట్ రైడర్లు రెండు, ఇంద్ర 14, సూపర్ లగ్జరీ 82, ఎక్స్‌ప్రెస్‌లు 96, అల్ట్రా డీలక్స్ 27, ఆల్ట్రా పల్లె వెలుగు మూడు, పల్లె వెలుగు 217 బస్సులు ఉన్నాయి. అందులో విద్యార్థుల కోసం 29 విద్యార్థి బస్సులను ఉపయోగిస్తున్నాం.

ఎలక్ట్రిక్ బస్సులు ఎప్పుడు వస్తున్నాయి?

ఆర్‌ఎం : ఎలక్ట్రిక్ బస్సులు మూడు నెలల లోపల వస్తాయి. అందుకోసం నాలుగు కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించింది.

స్త్రీ శక్తి బస్సులు ప్రారంభించిన తర్వాత బస్సులలో ప్రయాణికుల రద్దీ పెరిగి బరువుతో ఎక్కడపడితే అక్కడ పోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.. దానిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఆర్‌ఎం: ప్రయాణికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఉచిత బస్సుల ప్రయాణం ప్రకటించక ముందే మెయింటెనెన్స్‌పై దృష్టి సారించాం. 250 కొత్త టైర్లు కొన్నాం. బస్సులో ఫెయిల్యూర్ లేకుండా చూస్తున్నాం. కర్నూలు బస్టాండ్ పరిధిలో కొత్తగా ప్రయాణికులు కూర్చోడానికి 36 కుర్చీలు కూడా ఏర్పాటు చేశాం.

ప్రయాణికుల రద్దీ సమయంలో దొంగతనాలు జరుగుతున్నాయి. ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఆర్‌ఎం: ఉదయం, సాయంత్రం ప్రయాణికుల రద్దీ ఉన్న సమయాల్లో బస్టాండ్ లో దొంగలున్నారు జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేస్తున్నాం. సీసీ కెమెరాలు పెట్టాం. సీసీ కెమెరాలు ,టీవీ చెడిపోయిన వెంటనే రిపేరీ కూడా చేయిస్తున్నాం. మంత్రాలయం, కోడుమూరులలో టాయిలెట్స్ కూడా నిర్మించాం. ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలి. రద్దీ కనుగుణంగా అదనపు బస్సులను కూడా తిప్పుతున్నాం.

కర్నూలు బస్టాండ్‌కు వస్తే రోగాలు తీసుకుని వెళ్లాల్సి వస్తుందనే భావన ప్రజల్లో ఉంది.. మీ సమాధానం ఏమిటి?

ఆర్‌ఎం: ప్రయాణికులు ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాం. గతానికి ఇప్పటికి చాలా మార్పు తీసుకొచ్చాం. శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. ప్రయాణికులు అల్పాహార వస్తువుల కవర్లు, పండ్ల తొక్కలు ఎక్కడబడితే అక్కడ వేయకుండా కూడా అనౌన్స్మెంట్ చేస్తాం. ప్రయాణికులు కూడా సహకరించి చెత్తకుండీలో మాత్రమే వ్యర్థాలను వేయాలని సూచిస్తున్నాం. పారిశుద్ధ కార్మికుల చేత ఎప్పటికప్పుడు బస్టాండ్‌ను శుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నాం.

ఆర్‌టిసి ఉద్యోగులకు ప్రమోషన్లు లేక పని ఒత్తిడి పెరుగుతుందని, ఒక్కొక్కరు ఇన్చార్జులుగా ఉంటూ ఇద్దరు ఉద్యోగుల బాధ్యత కూడా నిర్వర్తిస్తున్నారు?

ఆర్‌ఎం: ప్రమోషన్ల ప్రక్రియ అంతిమ దశలో ఉంది. త్వరలో ప్రమోషన్లు కల్పించి పని భారాన్ని తగ్గిస్తాం. రద్దీ కనుగుణంగా అద్దె బస్సులకు ఆన్ కాల్ డ్రైవర్లను తీసుకొని రోజుకు 1000 నుండి 1500 రూపాయలకు ఇస్తున్నాం.

కర్నూలు జిల్లాలో ఆర్టీసీ పరిధిలో ఎన్ని షాపులు ఉన్నాయి? ప్రతి నెల అద్దెల ద్వారా ఎంత ఆదాయం వస్తుంది?

ఆర్‌ఎం: కర్నూలు వన్ అండ్ టు డిపోలతో పాటు ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ మొత్తం ఐదు డిపోలలో 489 షాపులు ఉన్నాయి. ప్రతినెల అద్దెల ద్వారా 80 లక్షల రూపాయలు ఆదాయం వస్తుంది. 14 షాపులు మాత్రమే మూతపడ్డాయి. త్వరలో వాటికి కూడా నోటీసులు ఇచ్చి టెండర్లు పిలుస్తాం.

ఐదు డిపోలలో మొత్తం ఎంతమంది డ్రైవర్లు, కండక్టర్లు ఉన్నారు?

ఆర్‌ఎం: కర్నూలు జిల్లా పరిధిలోని ఐదు డిపోలలో డ్రైవర్లు 878 మంది, కండక్టర్లు 495 మంది ఉన్నారు. అవసరాన్ని బట్టిఆన్ కాల్ డ్రైవర్లను కూడా తీసుకుంటున్నాం.

రాజ్ విహార్ వద్ద గల పాత డిపో వద్ద, కొత్త బస్టాండు బస్సులు బయటకు వెళ్లే గేటు వద్ద వర్షం పడి నీరు నిలిచి గుంతలు పడ్డాయి. ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఆర్‌ఎం: ఆ ప్రాంతాలను పరిశీలించి టెండర్లు పిలిచాం. త్వరలో పనులు ప్రారంభిస్తున్నాం.

కొత్త బస్టాండ్ మరియు రాజ్ విహార్ సెంటర్ వద్ద గల స్థలాలు లీజుకి ఏమైనా ఇస్తున్నారా?

ఆర్‌ఎం: కొత్త బస్టాండ్, రాజ్‌విహార్ సెంటర్ వద్ద గల ఆర్టీసీ స్థలాలకు పబ్లిక్, ప్రైవేటు వారి సహకారంతో టెండర్లు పిలిచి బాడుగలకు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

చేనేతల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి.బాలకృష్ణ, శివదుర్గారావు

ప్రజాశక్తి - నందవరం

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి.బాలకృష్ణ, శివదుర్గారావు తెలిపారు. ఎనిమిదవ జిల్లా మహాసభ నాగలదిన్నె గ్రామంలో మగ్గల షెడ్డు నందు జిల్లా అధ్యక్షులు కే.లక్ష్మన్న అధ్యక్షతన జరిగింది. ముందుగా నీలకంఠేశ్వర గుడి దగ్గర నుంచి మగ్గాల షెడ్డు వరకు 500 మంది చేనేత కార్మికులు ర్యాలీగా సభ ప్రాంగణానికి వెళ్లారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి.బాలకృష్ణ, శివదుర్గారావు,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామర్తి రాజు, కే.లక్ష్మన్న, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ సి.గురుశేఖర్, సీనియర్ నాయకులు సి.హనుమంతు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చేనేత కార్మికులకు 11 రకాల రిజర్వేషన్ల చట్టం అమలు చేయాలి.చేనేత ముడి సరుకులు, వస్త్రాలపై జిఎస్టిని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో చేనేత కార్మికులకు ఇచ్చే పథకాలని మళ్లీ కూటమి ప్రభుత్వము అమలు చేసి చేనేత కార్మికులు ఆదుకోవాలని కోరారు. నేతన్న నేస్తం ద్వారా ప్రతి చేనేత కుటుంబానికి రూ.36వేలు ఇవ్వాలన్నారు.ప్రతి చేనేత కుటుంబానికి 300 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని అలాగే 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్లు,పూచికత్తు లేకుండా చేనేతలకు రెండు లక్షల రూపాయలు రుణాలు ఇచ్చి తయారు చేసిన చీరలు అమ్ముకోవడానికి మార్కెటింగ్ సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని ప్రభుత్వాన్ని వినిపించుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కే లక్ష్మన్న, కామర్తి రాజును 23 మంది జిల్లా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

మహాసభలో మాట్లాడుతున్న పి.బాలకృష్ణ

నేటి నుంచి యుటిఎఫ్ రణభేరి

-కర్నూలులో ప్రారంభం కానున్న జాతా

-జాతాకు నాయకత్వం వహిస్తున్న కె.సురేష్ కుమార్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉపాధ్యాయులకు బోధ నేతర పనులను అప్పగించరాదని ప్రభుత్వ పాఠశాల విద్యారంగాన్ని కాపాడుకునేందుకు పెండింగులో ఉన్న ఆర్థిక బకాయిలను విడుదల చేయాలని కోరుతూ యుటిఎఫ్ నేటి నుండి రణభేరి కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది. రణభేరి కార్యక్రమంలో పాల్గొన్న జాతా బృందం ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి అక్కడ సమస్యలను తెలుసుకోనున్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా యుటిఎఫ్ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాయి. ఐదు ప్రాంతాల నుండి ప్రారంభమవుతున్న యుటిఎఫ్ రణభేరి జాతా కర్నూలు జిల్లా పరిషత్ నుంచి ఉదయం 9గంటలకు సోమవారం ప్రారంభమవుతుంది. ఈ జాతాకు యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్ నాయకత్వం వహిస్తారు. ఈనెల 15 నుండి 19 వరకు యుటిఎఫ్ రణభేరి కార్యక్రమం నిర్వహిస్తారు. కర్నూలు నగరంలో ప్రారంభమై పెద్దపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనంతరం అక్కడి నుండి కోడుమూరుకు చేరుకుంటుంది. కోడుమూరు నుండి నేరుగా గోనెగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ఎమ్మిగనూరు చేరుకొని అక్కడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించనుంది. అనంతరం అక్కడి నుండి కైరుప్పల లోని పాఠశాలలో సందర్శన అనంతరం పత్తికొండ మీదుగా కర్నూలు జిల్లాలో జాతా పర్యటన ముగించుకుని అనంతపురంలోకి ప్రవేశిస్తుంది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్ పాటిలు మాట్లాడుతూ యుటిఎఫ్ రణభేరి కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఎక్కడికక్కడ మండల కేంద్రాల్లో జాతాకు యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని పేర్కొన్నారు.

16న కర్నూలు మార్కెట్ యార్డుకు సెలవు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సోమవారం మార్కెట్ యార్డ్‌కు ఉల్లి పంట ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున రైతులకు ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశ్యంతో ఈ నెల 16న మంగళవారం మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించామని, రైతులు ఈ విషయాన్ని గమనించాలని జాయింట్ కలెక్టర్ బి.నవ్య విజ్ఞప్తి చేశారు. కర్నూలు మార్కెట్ యార్డులో ఈ నెల 13, 14 తేదీల్లో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉల్లి బహిరంగ వేలంలో రిటైలర్స్, హోల్‌సేలర్స్, హోటల్స్ యాజమాన్యాలు తదితరులు 1500 టన్నుల ఉల్లిని కొనుగోలు చేశారని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య పేర్కొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు సాయి ఉదయ్

విద్యార్థినులకు రక్షణ కల్పించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు అమూల్య

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : విద్యాసంస్థల్లో విద్యార్థిణులకు రక్షణ కల్పించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అమూల్య డిమాండ్ చేశారు. ఆదివారం కర్నూలు నగరంలో ఎస్ఎఫ్ఐ జిల్లా బాలికల కన్వెన్షన్ సమావేశం నిర్వహించారు. జిల్లా కన్వీనర్ సంయుక్త అధ్యక్షతన జరిగిన సమావేశంలో అమూల్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయి ఉదయ్, రంగప్ప మాట్లాడుతూ రోజురోజుకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థినులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. విద్యాసంస్థల్లో విద్యార్థినులపై లైంగిక దాడులు, హత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. విద్యాసంస్థల దగ్గర విద్యార్థినులకు రక్షణగా వాచ్‌మెన్లను ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థినుల పట్ల లైంగిక వేధింపులు చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా బాలికల కన్వీనర్‌గా సంయుక్త, కో– కన్వీనర్లుగా శ్రీలక్ష్మీ, వాణి, ఊర్మిళ, రజిని, పది మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

పోరాటాలకు సిద్ధంకండి

- ఆటో, క్యాబ్ డ్రైవర్లను నమ్మించి మోసం చేసిన టిడిపి - జిల్లా మహాసభలో సిఐటియు నాయకుల పిలుపు

ప్రజాశక్తి-పత్తికొండ

ఉచిత బస్సు వల్ల ఆటో డ్రైవర్లను ఆదుకుంటానని వాగ్దానం ఇచ్చిన కూటమి ప్రభుత్వం కేవలం వాహన మిత్ర ద్వారా రూ.15000 మాత్రమే ఇస్తానని ఆటో డ్రైవర్లను మోసం చేసిందని, మోసపూరిత వాగ్దానాలు చేసిన కూటమి ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని ఆటో యూనియన్ రాష్ట్ర ఫెడరేషన్ కార్యదర్శి ఎస్.రఫి, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్. రాధాకృష్ణ ఆటో డ్రైవర్లకు పిలుపు నిచ్చారు. ఆదివారం ఎపి ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు 5వ జిల్లా మహాసభలు పత్తికొండ ఈశ్వర్‌రెడ్డి భవన్ సిఐటియు కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. అంతకుముందు పత్తికొండ స్టేట్ గెస్ట్ హౌస్ నుంచి నాలుగు స్తంభాలు తేరుబజారు మీదుగా అంబేద్కర్ సర్కిల్ మీదుగా ఈశ్వర్ రెడ్డి భవన్ వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బి.రాధాకృష్ణ, పత్తికొండ నాయకులు ప్రభాకర్ అధ్యక్షత వర్గంగా వ్యవహరించారు. ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి పి.మహమూద్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఆటో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.రఫి, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్క ఆటో, క్యాబ్ డ్రైవర్లలందరికీ ఆర్థిక సహాయం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు మాట మార్చి ఆటో యజమానులకు మాత్రమే వాహన మిత్ర పథకం అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. ఆటో యజమానులతో పాటు లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో డ్రైవర్‌కు వాహన మిత్ర అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి ఆటో క్యాబ్, డ్రైవర్లకు సంవత్సరానికి రూ.25 వేల ఆర్థిక సహాయం ప్రకటించా లన్నారు. సాధికారిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఓలా లాంటి ప్రైవేట్ యాప్‌లను రద్దు చేయాలని, వేలాది రూపాయలు జరిమానాలు విధించే జీవో నెంబర్ 21ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆటో,క్యాబ్ డ్రైవర్లకు ప్రకటించిన వాహన మిత్ర పథకం అమలులో పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలని 300, యూనిట్లు ఐటి రిటన్స్, 1,000 చదరపు అడుగుల ఇల్లు ఉంటే వాహన మిత్రకు అనహరులని ప్రకటించటం సరైంది కాదన్నారు. ఈనెల18న ఆటో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ర్యాలీలో ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కె. ప్రభాకర్. గత మూడు సంవత్సరాలుగా ఆటో యూనియన్ చేసిన పోరాటాలను వివరించారు. సిఐటియు పత్తికొండ మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర, ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, పిఎన్ఎమ్ జిల్లా నాయకులు పి.కాసి, మాట్లాడారు. అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకుంది. అధ్యక్ష కార్య దర్శులుగా హనుమంతు, కె.ప్రభాకర్‌ను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో శేఖర్, నరసన్న, బాలు, మురుగన్, ఆటో యూనియన్ జిల్లా నాయకులు రాజు, హనుమంతు, వెంకటేష్, మధు, శీను, పత్తికొండ ప్రజానాట్య మండలి మండల కార్యదర్శి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసింహ, రైతు సంఘం నాయకులు సిద్దయ్య గౌడ్, డివైఎఫ్ఐ పత్తికొండ మండల అధ్యక్షులు దూదెకొండ కోడం దుగ్గెన్న, ఆలూరు కర్నూలు న్యూ సిటీ ఓల్డ్ సిటీ కల్లూరు మండలం ఓర్వకల్లు, ఆదోని, కోసిగి, దేవరకొండ, గూడూరు, గోనెగండ్ల, తదితర మండలాల నుంచి ఆటో డ్రైవర్లు నాయకులు పాల్గొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న రాధాకృష్ణ

ముగిసిన జర్నలిస్టుల శిక్షణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని స్థానిక పరిణయ ఫంక్షన్ హాల్ లో ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల శిక్షణ తరగతులు ఆదివారం ముగిశాయి. చివరి రోజు ముఖ్యఅతిథిగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడారు. జర్నలిస్టులు నిష్పక్షపాతంగా పనిచేయాలని కోరారు. సమాజంలోని అట్టడుగు వర్గాల పక్షాన నిలబడి వారి గొంతుకగా వ్యవహరించాలన్నారు. మీడియా రంగంలో వస్తున్న అనేక మార్పులకు అనుగుణంగా సాంకేతికత పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని విన్నవించారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ అలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇటువంటి శిక్షణా తరగతులను మరిన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల అభివృద్ధికి ప్రెస్ అకాడమీ విశేషంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. అడిషనల్ ఎస్పి హుసేన్ పీరా కూడా మాట్లాడారు. ఐజెయు జాతీయ ప్రధాన కార్యదర్శి సోమసుందర్, ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు, సీనియర్ జర్నలిస్టు లు ఉమామహేశ్వరరావు, శంకర్ నారాయణ, జర్నలిస్టు శ్రీనివాస రెడ్డి, కొండప్ప కర్నూలు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇ. నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, ఐజెయు జాతీయ సమితి సభ్యులు వెంకట సుబ్బయ్య, నాగరాజు, గౌరవ సలహాదారు వైవీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెథాలజి స్టేట్ కాన్ఫరెన్స్ విజయవంతం

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూలు మెడికల్ కాలేజీలో మూడు రోజులుగా నిర్వహించిన పెథాలజీ విభాగపు రాష్ట్రస్థాయి సదస్సు విజయవంతంగా ముగిసింది. సదస్సుకు రాష్ట్రస్థాయిలో వివిధ మెడికల్ కళాశాల నుండి 612 మంది వైద్యులు హాజరయ్యారని, వారిలో దాదాపు 50 మందికి పైగా ప్రొఫెసర్లు, 75 అసోసియేట్స్,150 అసిస్టెంట్స్ పైగా ప్రొఫెసర్ 140 పీజీ వైద్యులు 300 మందికి పైగా ఈ సదస్సుకు హాజరు అయ్యారని పథాలజీ విభాగాధిపతి, స్టేట్ కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ చైర్ పర్సన్ డాక్టర్ బాలీశ్వరి తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో వందకు పైగా 140 ఈ పోస్టర్స్, 100 ప్రిఫర్డ్ పేపర్స్ ,14 పిజి అవార్డు పేపర్స్, 24 స్టాఫ్ అవార్డు పేపర్స్ ప్రవేశపెట్టారని అన్నారు. ఈ సదస్సులో పలమనరి మీడియాస్టీనల్స్ లీజన్స్, ఇమ్యూనో ఫ్లూరిసైన్సెస్ టెక్నిక్స్, డయాగ్నోస్టిక్ ఇంటర్ ప్రిటేషన్స్ ఆఫ్ రీనల్ బియాప్సి, బుల్లొస్ డేర్మటోసిస్ వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగిందన్నారు. వివిధ కళాశాలల సీనియర్ ప్రొఫెసర్లు పిజి వైద్యులకు వివరంగా తెలిపారు. మూడు రోజుల సదస్సు వలన అనేక లేటెస్ట్ అప్‌డేట్స్ కాన్ఫరెన్స్‌కు హాజరైన వారికి తెలిశాయని, ఇది ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కాన్ఫరెన్స్ పూర్తి సహకారాలు కెఎంసి ప్రిన్సిపల్‌కు, ఐఎపిఎం పెద్దలకు, సభ్యులకు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన పెథాలజీ విభాగాధిపతులకు, ప్రొఫెసర్స్‌కు అసోసియేట్, అసిస్టెంట్స్, పీజీలకు, నిర్వహణలో సహకరించిన వివిధ సంస్థలకు వారికి హదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ కార్యక్రమం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో సోమవారం ప్రజా సమస్యలు పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి ఆదివారం వెల్లడించారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల డివిజన్ మున్సిపల్ కేంద్రాల్లో ఈ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు

- జిల్లాలో రూ.400 కోట్లకు పైగానే

- విద్యార్థుల నుండే వసూలు

- విద్యార్థుల అవస్థలు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

విద్యార్థులు ఫీజులు కడితేనే కోర్సులు పూర్తి చేసుకున్నటువంటి విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇస్తామని కళాశాల యాజమాన్యాలు అందజేస్తామని తెగేసి చెబుతున్నారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి దాదాపుగా ఏడాదిన్నర అవుతున్నప్పటికీ విద్యార్థులకు విడుదల చేయాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయలేదు. మరోపక్క కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకుంటే సర్టిఫికెట్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. జిల్లాలో ఉన్నత విద్యలో భాగంగా డిగ్రీ, పీజీ, ఎంబిఏ, ఎంసిఎ, బిఇడి తదితర కోర్సుల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కావడం లేదు. గత ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు ఒక్క పైసా కూడా ఫీజు నెంబర్స్‌మెంట్ విడుదల కాలేదు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి దాదాపుగా జిల్లా వ్యాప్తంగా కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు దాదాపుగా 8000 మందికి పైగానే ఉన్నారు. ఇందులో ప్రధానంగా బిటెక్, పిజి, బిఇడి కోర్సులు పూర్తి చేసినటువంటి అభ్యర్థులు ఉద్యోగాల వేటకోసం ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు. కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు సర్టిఫికెట్లు ఉంటేనే వారికి ఏదైనా ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాల్లో చేరేందుకు అవకాశం ఉంటుంది. కోర్సు చేసుకున్న విద్యార్థులు తమ సర్టిఫికెట్ల కోసం సంబంధిత కళాశాల యాజమాన్యాలను విన్నవించుకుంటున్నారు. ప్రయివేటు కళాశాల యాజమాన్యాలయితే విద్యార్థుల నుండి పూర్తిస్థాయి ఫీజులు కట్టిన తర్వాతనే సర్టిఫికెట్లను ఇస్తున్నారు. మరోపక్క ప్రభుత్వ కళాశాల యాజమాన్యాలు మాత్రం విద్యార్థుల నుంచి డిక్లరేషన్ పత్రాలను రాయించుకుని కొంత ఫీజు బకాయిలను కట్టించిన తర్వాతనే సర్టిఫికెట్లను ఇస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాక పోవడంతో పిజి, ఇతర కోర్సుల్లో చేరేం దుకు విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. ఇటీవల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టారు. ఈ ఉద్యమానికి విద్యార్థులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలపారు. పెండింగులో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వెంటనే ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలివ్వాలి

విద్యార్థులకు పెండింగులో ఉన్న ఫీజు నెంబర్స్‌మెంటు బకాయిలను విడుదల చేయాలి. గత ప్రభుత్వ హయాంలో నుండి ప్రస్తుత కూటమి ప్రభుత్వం వరకు విద్యార్థుల ఫీజు రిఅంబర్స్‌మెంట్ నిధులు విడుదల కావడం లేదు. కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు సర్టిఫికెట్ల అందక తీవ్ర అవస్థలు పడుతున్నారు. వెంటనే ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం.

- రంగప్ప, ఎస్ఎఫ్ఐ, జిల్లా ప్రధాన కార్యదర్శి .

గిట్టుబాటు ధర కల్పించాలి

- రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్

ప్రజాశక్తి-పత్తికొండ

రోజురోజుకు టమాట ధరలు పతనం కావడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టమోటాకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం పత్తికొండ మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం పత్తికొండ వ్యవసాయ మార్కెట్‌ను రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు, రైతులను ధరల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్ మాట్లాడుతూ టమోట ధరలు పూర్తిగా తగ్గిపోవడంతో రైతుల కూలీల ,రవాణా చార్జీలకు రాకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కిలో రూ.8 చొప్పున కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతుల టమోటా కిలో రూ.1 రూపాయి రూ.రెండు మధ్యన మాత్రమే ధర పలుకుతుందని, ఇదేమిటని స్థానిక మార్కెట్ యార్డు సెక్రటరీని విచారణ చేయగా వర్షాల కారణంగా నాణ్యతలేని టమోటాను మార్కెట్‌కు తెస్తున్నారని పొంతన లేని సమాధానాలు చెప్పడం సరికాదన్నారు. ఎరువుల బస్తాలకు, ఫర్టిలైజర్స్‌కు కచ్చితంగా ధరలు నిర్ణయిస్తున్నారే తప్ప పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదన్నారు. మార్కెట్లో టమాట టెండర్లు రూ.8 ఉంటే కేవలం ఐదుగురు మాత్రమే సరుకును తీసుకుంటున్నారని, మిగతావారు సరుకు కొనేవారు లేక ఎక్కడెక్కడే టమాట మిగులుతోందని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు.

మార్కెట్ కార్యదర్శితో మాట్లాడుతున్న సిద్దయ్య గౌడ్

ప్రస్తుత టెండర్లు డిపాజిట్లు రూ.2 లక్షలకు పెంచడం వలన కొత్త టెండర్లు రావడం లేదన్నారు. దీనివలన రైతులు నష్టపోతున్నారని, గతంలో మాదిరిగానే రూ.50వేలు మాత్రమే డిపాజిట్లు కొనసాగించి రైతులు పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌ను త్వరగా పూర్తి చేయాలని కోరారు. లేనిపక్షంలో స్థానిక మార్కెట్ యార్డ్ రైతులతో కలిసి ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మధు, సుంకన్న, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

హోమియో వైద్య శిబిరం విజయవంతం

- ప్రారంభించిన ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

దయాల్ బాగ్ రాధాస్వామి చారిటబుల్ హోమియో డిస్పెన్సరీ డాక్టర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని కోటే కోటేకల్ గ్రామంలో మెడికల్ క్యాంపు ఆదివారం నిర్వహించారు. ఆదోని సబ్‌కలెక్టర్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆదోనికి అతి సమీపంలో మారుమూల ప్రాంతమైన కోటేకల్ గ్రామాన్ని రాధాస్వామి చారిటబుల్ ట్రస్ట్ వారు ఎన్నుకొని ఇక్కడ ప్రజలకు వచ్చే రోగాలపైన ఉచితంగా హోమియో మందులు ఇవ్వడం బాగుందని ప్రశంసించారు. అనంతరం డాక్టర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కోటేకల్ గ్రామంలో ప్రతినెల రెండో శనివారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చుట్టుపక్కలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఇప్పటివరకు 49 క్యాంపులు నిర్వహించామని, 50వ క్యాంపుగా కోటేకల్

భరద్వాజను మొక్కతో సన్మానిస్తున్న చారిటబుల్ హోమియో డాక్టర్ భాస్కర్‌రెడ్డి

గ్రామంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎమ్మిగనూరు తహశీల్దార్ శేషుపాని, కోటేకల్ సత్సంగులు పుల్లారెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, జయరాం రెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

- ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఏ చిస్తి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం నాడు ఎన్నికల హామీ ఇచ్చిందని నేడు అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం ఆరు నెలలు అవుతున్నప్పటికీ సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఏ.చిస్తి ఘాటుగా విమర్శించారు. ఆదివారం కర్నూలు నగరంలోని బావర్చి హోటల్ నందు ఆవాజ్ ముఖ్య కార్యకర్తల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశానికి ఆవాజ్ నగర కమిటీ అధ్యక్షులు పి ఇక్బాల్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. చిస్తి మాట్లాడుతూ టిడిపి కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం మైనారిటీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు .అదే కుటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం ఎందుకు ముస్లిం మైనార్టీల పైన వివక్షత చూపుతోందని ఆయన ప్రశ్నించారు. ముస్లిం మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని కూటమి ప్రభుత్వం చెప్పిందని అలాగే ఈద్గాలకు, స్మశానాలకు పట్టణ ప్రాంతంలో స్థలాలు కేటాయిస్తామని అదేవిధంగా మసీదుల ఖర్చులు నిమిత్తం నెలకు పదివేల రూపాయలు ఇస్తామని,మౌజన్ ,ఇమామ్లకు పారితోషకం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇటువంటి ఏ సంక్షేమ పథకాన్ని ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఐదు లక్షల వరకు వడ్డీ లేని రుణాలను

సమావేశంలో మాట్లాడుతున్న ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఏ చిస్తి

యువతకు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఆ మాట ఊసే ఎత్తడం లేదని ఆయన ధ్వజమెత్తారు. మసీదుల నిర్వహణ కొరకు ఐదువేల రూపాయలు ఇస్తామని ప్రకటించారని ఇప్పటివరకు ఈ ఏ ఒక్క పథకం కూడా అమలు చేయాలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో ప్రజలను ఐక్యపరిచి మరి ముఖ్యంగా ముస్లిం మైనార్టీలను కలుపుకొని ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాల అమలు కొరకు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. ఆవాజ్ నగర కార్యదర్శి ఎస్ఎండి షరీఫ్, నగర గౌరవ అధ్యక్షులు ఇస్మాయిల్ ఉరఫ్ బాబు, ఉపాధ్యక్షులు అబ్దుల్ నయీం, అబ్దుల్ రహమాన్, ఇంతియాజ్, నగర సహాయ కార్యదర్శులు షేక్ నూర్ వలి, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమస్యల పరిష్కారానికి పోరాటం

- ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు షేకున్ బీ

ప్రజాశక్తి-ఆలూరు

ప్రభుత్వాలు పాలకులు మారిన మహిళలపై హింసలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదని మహిళల సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటి సభ్యురాలు షేకున్ బీ అన్నారు. ఆదివారం ఆలూరు జ్యోతిబసు భవన్‌లోని ఐద్వా 4వ ఆలూరు మండల మహాసభ ప్రారంభ సూచికంగా ఐద్వా జెండావిష్కరణను మహిళా సంఘం సీనియర్ నాయకురాలు రత్నమ్మ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం రత్నమ్మ అధ్యక్షతన మహాసభనుద్దేశించి ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు షేకున్ బి మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు అత్యాచారాలు పెరిగిపోయాయని వీటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం కావడం జరిగిందని అన్నారు. అంతరిక్షంలోకి వెళ్లే కంప్యూటర్ యుగంలో కూడా మహిళలను చిన్నచూపు చూస్తున్నారని వంటింటి కుందేలుగా చూస్తున్నారని అన్నారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేకమైన చట్టాలు చేయాలని డ్వాక్రా గ్రూపులలో అంతులేని అవినీతి ఉందని మైక్రో ఫైనాన్స్ కంపెనీలు అధిక వడ్డీలవల్ల మహిళలపై ఒత్తిడికి గురి చేయాగ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని

- సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు షేకున్ బీ

అన్నారు. రాబోయే కాలంలో ఆలూరు ప్రాంతంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలని కోరారు. అనంతరం ఐద్వా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐద్వా మండల గౌరవ అధ్యక్షురాలుగా రత్నమ్మ, మండల కార్యదర్శిగా షేకున్ బి, అధ్యక్షురాలుగా రాధమ్మ, ట్రెజరర్‌గా మహేశ్వరి, శ్రీదేవిలను మరో 10 మందిని మండల కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు హనుమంతు, సిఐటియు జిల్లా నాయకులు కెపి.నారాయణస్వామి, షాకీర్, కృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రమోషన్లకు పూర్తి సర్వీసును పరిగణలోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - ఆదోని

విలీనం కాబడిన ఉపాధ్యాయులకు ప్రమోషన్ల కు వారి పూర్తి సర్వీసును పరిగణలోకి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ ఆదోని డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్ డిమాండ్ చేశారు ఆదివారం ఆదోనిలో వారి కార్యాలయంలో ఇటీవల రిటైర్మెంట్ అయిన ఉపాధ్యాయులకు పూలమాల శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు చిన్నప్ప, చంద్రశేఖర్, జయరాం హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడారు జడ్పీ, మున్సిపాలిటీ, ప్రభుత్వ పాఠశాలలోకి ఎయిడెడ్ ఉపాధ్యాయులను గత ప్రభుత్వం విలీనం చేసిందన్నారు. వారి సర్వీసును పూర్తిస్థాయిలో పరిగణలోకి తీసుకొని ప్రమోషన్ల ప్రక్రియ కొనసాగించి వర్తింపజేయాలన్నారు రిటైర్మెంట్

తీసుకుని సంవత్సరం గడిచిన పెన్షనర్స్‌కు గ్రాటుయుటీ, సరెండర్ లివ్ కు సంబంధించిన ఆర్థిక బకాయిలు ఇవ్వలేదన్నారు. దీంతో ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూడు డీఏలు ఐఆర్ వెంటనే ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమములో ఎపిటిజి కార్యదర్శి కేశవ, కోశాధికారి మధుసూదన్, ఉపాధ్యాయులు పరిమళ , లలిత, బసవరాజ్, సిద్దన గౌడ్, రత్న కుమార్, శ్రీధర్, మారెన్న ఉన్నారు

ఉల్లికి గిట్టుబాటు ధర కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆస్పరి

ప్రభుత్వం ఉల్లి పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశాన్ని ఈరన్న అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఉల్లి రైతుల పట్ల చిన్నచూపు చూస్తుందని, పండిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రకటించిన క్వింటానికి రూ. 1200 రైతులకు లేబర్ ఖర్చులకు కూడా సరిపోవడం లేదన్నారు. క్వింటానికి రూ. 5 వేలతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. టమోటా రైతులు కూడా మార్కెట్లో గిట్టుబాటు ధర లేక అక్కడే రాశులు పోసి వదిలేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కిలో రూ. 2లతో వ్యాపారస్తులు కొనుగోలు చేయగా ఆ డబ్బులు దారి ఖర్చులు కూడా సరిపోవడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి ఉల్లి టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో రైతులతో రోడ్లపై ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. మండల పరిధిలోని 33 గ్రామాల్లో నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పత్తి, వేరుశనగ, ఉల్లి, కంది పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. ప్రభుత్వం ఎకరాకు రూ. 50 వేల నష్ట పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న తహశీల్దార్ కార్యాలయం ముందు చేపట్టే ధర్నాలో మండలంలోని రైతులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు రంగస్వామి, కమిటీ సభ్యులు రవి, శేఖర్ పాల్గొన్నారు.

నూతన భవనాలకు వెళ్లని సచివాలయ సిబ్బంది

- ఉన్నతాధికారుల ఆదేశాలా? మరేదైనా కారణమా..?

ప్రజాశక్తి - చిప్పగిరి

గ్రామ సచివాలయాలకు నూతన భవనాలు నిర్మించినా సిబ్బంది వాటిల్లోకి వెళ్లడం లేదు. సచివాలయ సిబ్బంది ఎందుకు ఆ కార్యాలయాలకు వెళ్లడం లేదని చెప్పగిరి మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. నూతన కార్యాలయాలు అన్ని వసతులు లేవని ఒకే ఒక కారణంతో సచివాలయ అధికారులు పోవడం లేదని కొంతమంది అధికారులు వాపోతున్నారు. అయితే వాస్తవానికి వారు చెప్పే సమాధానాలు విరుద్ధంగా ఉన్నాయని పలువురు గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. గ్రామాలకు అందుబాటులో లేవని అధికారులు అంటున్నారు. అయితే చిప్పగిరి, నగర డోనా గ్రామాలలో రోడ్డు పక్కనే పూర్తి చేసుకున్న సచివాల నిర్మాణాలు అందుబాటులోకి వచ్చాయని ప్రజలు తెలుపుతున్నారు. మండలంలో ఇప్పటికే పూర్తి అయిన నేమకల్లు, దౌల్తాపురం, ఏరూరు గ్రామాలలో నిర్మాణాలు పూర్తి అయిన సచివాలయ కార్యాలయాలలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే పూర్తి అయినటువంటి నగర డోన సచివాలయ కార్యాలయం, చిప్పగిరి సచివాలయ కార్యాలయం మాత్రం అన్ని అనుకూలంగా ఉన్నప్పటికీ అధికారులు వాటిలోకి పోవడం లేదని నగరడోన, చిప్పగిరి ప్రజలు తెలుపుతున్నారు. ఒక్కొక్క కార్యాలయమునకు 45

కొత్తగా నిర్మించిన సచివాలయ భవనం

లక్షలు ప్రభుత్వం కేటాయించి కార్యాలయాలను నిర్మించింది. ఆగిపోయిన సచివాలయ నిర్మాణాలలో రామదుర్గం, బెల్డోన, డేగల హాల్, గుమ్మనూరు గ్రామాలలో నిలిచిపోయినట్లు అధికారులు తెలుపుతున్నారు. పూర్తి అయిన కార్యాలయాలకు అధికారులు వెళ్లి విధులు నిర్వర్తించాలని నగర డోనా, చిప్పగిరి కు చెందిన పలువురు ప్రజలు ఉన్నత అధికారులకు కోరుతున్నారు.

సిబ్బంది ఎందుకు వెళ్లడం లేదు?

- రామాంజనేయులు, నగరడోన

నగరడోన గ్రామంలో గత ప్రభుత్వంలో 45 లక్షలతో నిర్మించిన నూతన సచివాల కార్యాలయం అన్ని వసతులు ఏర్పాటుతో సిద్ధంగా ఉన్నప్పటికీ సచివాలయ సిబ్బంది ఆ కార్యాలయమునకు ఎందుకు వెళ్లడం లేదు.

ఉన్నతాధికారులు ఆదేశాలిస్తే మంచిది

- నాగరాజు, నగరడోన

పూర్తి అయిన సచివాలయంలో విధులు నిర్వర్తిం చాలంటే వారిపై అధికారులు ఆదేశాలు ఇస్తేనే వారు కొత్తఆఫీసులో విధులు నిర్వర్తిస్తారని అందుకు వెంటనే ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాం

కొత్త ఆఫీసులో విధులు నిర్వర్తించాలని ఆదేశాలిస్తున్నాం

- ఎంపిడిఒ అల్లా బకాష్

చిప్పగిరితో పాటు నగరడోన గ్రామాలలో 45 లక్షలతో నిర్మించిన కొత్తసచివాలయం సిద్ధంగా ఉందనిఅక్కడే విధులు నిర్వర్తించా లని ప్రజల కూడా మా దృష్టికి తెచ్చారు. ఈ వారం లోనే సచివాలయ అధికారులు అక్కడికి వెళ్లి విధులు నిర్వర్తించాలని ఆదేశాలను ఇస్తున్నాం.

ఉత్తమ రైతుగా కప్పట్రాళ్ల మల్లికార్జున

ప్రజాశక్తి- దేవనకొండ

మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన మల్లికార్జున ఉత్తమ రైతు అవార్డు ఆదివారం అందుకున్నారు.హైదరాబాద్‌లోని హరిత హోటల్‌లో ముందడుగు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన అన్నదాతకు ఆత్మీయ సత్కారం కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపికైన 30 మంది రైతులను వారు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ గారు, సినీ సంగీత ప్రముఖుడు ఆర్.పీ. పట్నాయక్ గారు , మల్లికార్జున ను సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.వ్యవసాయంలో నూతన పద్ధతులను అవలంబిస్తూ, హార్టికల్చర్‌లో బత్తాయి సాగును విస్తారంగా చేస్తూ మల్లికార్జున తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఉత్తమ రైతుగా గుర్తించి గతంలో ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశాన్ని కూడా కల్పించింది. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ మా గ్రామాన్ని దత్తత తీసుకున్న ఈగల్ ఐజి ఆర్.కె. రవికృష్ణ సహకారంతో సే ట్రీస్ సంస్థ ద్వారా 30 ఎకరాల్లో చీని సాగు చేస్తున్నానని,ప్రస్తుత సమాజానికి అవసరమైన విధంగా ప్రకతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ, చీని పంట సాగు చేస్తున్నన్నారు. ఒక

మల్లికార్జునను సన్మానిస్తున్న హరిత ఫౌండేషన్

రైతు బిడ్డగా వ్యవసాయాన్ని జీవనాధారంగా ఉంచుకొని, యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తానన్నారు.తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు సాధించే మెలకువలను అనుసరిస్తూ, మంచి దిగుబడులు సాధించాలని రైతులను కోరారు, దీనిలో తన కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యేబక్కన నరసింహులు,మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి,రిటైర్డ్ అగ్రికల్చర్ శాస్త్రవేత్తలు, యూత్ ఫర్ యాంటీ కరెప్షన్, ముందడుగు ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు, రిటైర్డ్ వ్యవసాయ అధికారులు,తెలుగు రాష్ట్రాల రైతులు పాల్గొన్నారు.

ఆదోనిలో నటి అనసూయ సందడి

ప్రజాశక్తి - ఆదోని

సినీ నటి, యాంకర్ అనసూయ ఆదివారం ఆదోనిలో సందడి చేశారు. పట్టణంలోని ఆస్పరి రోడ్డులో జీవి మాల్ ప్రారంభించారు. అనసూయను చూసేందుకు చుట్టుపక్కల వారు భారీగా తరలిరావడంతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. వాహనంలో వచ్చిన అనసూయ మాల్ దగ్గరకు వచ్చేందుకు కూడా దారి లేని పరిస్థితి ఏర్పడింది. సిఐలు శ్రీరామ్, రాజశేఖర్ రెడ్డి, బౌన్సర్లు రంగంలోకి దిగి ఆమెను స్టేజ్ పైకి చేర్పించారు. మాల్‌ను ప్రారంభించి ఆమె జనాలను ఉత్సాహపరిచేలా మాట్లాడారు

వ్యాపార పరంగా అభివృద్ధి చెందాలి: ఎంపీ : ఒకప్పటి వ్యాపార కేంద్రమైన ఆదోని పూర్వ వైభవం దిశగా వ్యాపార పరంగా మరింత అభివద్ధి చెందాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆకాంక్షించారు ఆదోని పట్టణంలో జీవి షాపింగ్ మాల్ ఒక పోర్షన్ను ప్రారంభించి చీర కొని బోణి చేశారు. ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ మాల్ ఈప్రాంత ప్రజలకు కస్టమర్ లకు మరింత ఆకర్షణంగా నిలుస్తుందన్నారు, ఈ మాల్ నెలకొల్పడం వల్ల ఆదోని నిరుద్యోగ యువత దాదాపు 250 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి బీసీ సాధికారిక కమిటీ డైరెక్టర్, బిఎస్ఎన్ఎల్ టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ చాగి మల్లికార్జున, జిల్లా కురవ సంఘం అధ్యక్షులు మల్లికార్జున, వ్యాపారవేత్త బెల్లం నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

కిక్కిరిసిన జనం మధ్య మాట్లాడుతున్న సినీ నటి అనసూయ

మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు

ప్రజాశక్తి-ఆలూరు

మద్యం తాగి వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆలూరు ఎస్ఐ మహబూబ్‌బాషా తెలిపారు. ఆదివారం ఆలూరులో వాహన ప్రమాదాలపై వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చినా, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపినా, ఓవర్ లోడ్‌తో వాహనంలో తరలించినా, సరైన పత్రాలు లేక పోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల కాలంలో బహిరంగంగా మద్యం తాగిన 100 మందికి, మద్యం తాగి వాహనం నడిపినా 32 మందిపై కేసులు పెట్టి లోక్ అదాలాత్ కోర్టులో హాజరుపరచగా కోర్టు భారీ జరిమాన విధించిందని తెలిపారు.

IN THE COURT OF VITH ADDL JUNIOR CIVIL JUDGE : KURNOOL.
O.S.NO. 290/2023

Dimme Nageswara Rao. ...Plaintiff

-Vs-

1. S.Govidanaik
2. T.Rajeswari. ...Defendants

ప్రతివిదులకు దావా సమన్లు

1) ఎస్.గోవిందనాయక్ తండ్రి ఎస్.సుంకె నాయక్,
2) టి.రాజేశ్వరి భర్త గోవిందనాయక్,
ఇద్దరు ఇంటి నెం.3-78,
పెండ్లిమాన్ తాండ (గ్రా),
పత్తికొండ (మం), కర్నూలు జిల్లా.

పై నెంబర్ దావాలో వాది ప్లైంట్ దాఖల షెడ్యూలు పైన వాది హక్కును దృడీకరించమని Consequential Injunction, ఉత్తర్వు ఇప్పించమని ప్రతివాదులపైన దావా దాఖలు చేస్తు, మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని దావా దాఖలు చేసినారు. ఇందులో 1,2 ప్రతివాదులపైన అయిన మీకు ఆక్షేపణలు ఉన్న 03-10-2025 తేదిన పగలు 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును లేని యెడతల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

షెడ్యూలు :- Plot 87-C, near to House No.87/1096, in ward No.87 laid in Sy. No.708 situated within the limits of SRO of Kallur, Kurnool District, named as Government IV Class employees colony, Kurnool,

Bounded as follows:-

East	: 33 feet width road
West	: Plot No.79
North	: Plot No.87/B
South	: remaining site in plot No.87

With measurements :-

East West	: 60 feet or 18.2880 mts
North South	: 22 feet or 6.7056 mts

Total extent of 1320 Sq feet or 146.66 Sq yards
Market value Rs.11,74,000/-

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 03-10-2025

కడియాల రామపుల్లయ్య,
వాదిపరం అడ్వకేటు,
కర్నూలు.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE-CUM-FAMILY COURT, KURNOOL
O.S. No. 66/2024

Between:
Bolleddula Saraswathamma & 4 Others
--Plaintiffs
AND
E. Prem Kumar Goud & 11 Others
--Defendants

SUIT SUMMONS

To
1. E. Prem Kumar Goud
S/o Late E. Yella Goud, aged about: Not known Major, Occ: Unknown, Resident of H.No. 4/22A-6, Balaji Nagar, Kurnool City, Kurnool district-518006. D1.
2. E. Kalyani, D/o Late E. Yella Goud, aged about: Not known - Major, Occ: House Wife, Resident of H.No. 4/22A-6, Balaji Nagar, Kurnool City, Kurnool district-518006. D3.
3. E. Shyamala, D/o Late E. Yella Goud, aged about: Not known Major, Occ: House Wife, Resident of H.No. 4/22A-6, Balaji Nagar, Kurnool City, Kurnool district-518006. D4.
4. E. Annapurna, D/o Late E. Yella Goud, aged about: Not known - Major, Occ: House Wife, Resident of H.No. 4/22A-6, Balaji Nagar, Kurnool City, Kurnool district-518006. D5.
5. Kosigi Shanthi, D/o Late E. Yella Goud, aged about: Not known - Major, Occ: House Wife, Resident of H.No. 4/22A-6, Balaji Nagar, Kurnool City, Kurnool district-518006. D6.
6. E. Lalithamma, W/o Late E. Eswar Goud, aged about: Not known - Major, Occ: House Wife, Resident of H.No. 40/46-3-314, Sai Sadhan Apartment, Venkata Ramana Colony, Kurnool City, Kurnool district-518006. D7.
7. E. Sireesha, @ Ette Sireesha, D/o Late E. Eswar Goud, aged about: Not known - Major, Occ: Unknown, H.No. 40/46-3-314, Sai Sadhan Apartment, Venkata Ramana Colony, Kurnool City, Kurnool district-518006. D8.
8. E. Naveen Kumar Goud, S/o Late E. Eswar Goud, aged about: Not known Major, Occ: Unknown, Resident of H.No. 40/46-3-314, Sai Sadhan Apartment, Venkata Ramana Colony, Kurnool City, Kurnool district-518006. D9.

Whereas in the above numbered suit filed by the Plaintiffs against you seeking enforcement of a Token Agreement of Sale, dated 17.11.2019, summons issued by this Hon'ble Court were not duly served, and therefore, by order of the Hon'ble Court, service of summons is being effected by way of publication in the newspaper.

Therefore, you are hereby summoned to appear before the Hon'ble IV Additional District and Sessions Judge-cum-Family Court, Kurnool, either in person or through an Advocate duly instructed, on 06.10.2025 at 10:30 A.M., to answer the claim of the Plaintiffs and to state your objections, if any. Take notice that in default of your appearance on the said date and time, the suit will be heard and decided ex parte against you.

(By order of the Hon'ble Court)

Next date of hearing: 06.10.2025.

SRI B. MOHANA KRISHNA
Advocate for Plaintiff, Kurnool

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTRICT AND SESSION JUDGE-CUM-FAMILY COURT, KURNOOL
I.A. No. 240/2024 IN O.S. No. 66/2024

Between:
Bolleddula Saraswathamma & 4 Others
--Petitioners/Plaintiffs
AND
E. Prem Kumar Goud & 11 Others
--Respondents/Defendants

NOTICES

To
1. E. Prem Kumar Goud S/o Late E. Yella Goud, aged about: Not known Major, Occ: Unknown, Resident of H.No. 4/22A-6, Balaji Nagar, Kurnool City, Kurnool district-518006. R1.
2. E. Kalyani, D/o Late E. Yella Goud, aged about: Not known - Major, Occ: House Wife, Resident of H.No. 4/22A-6, Balaji Nagar, Kurnool City, Kurnool district-518006. R3.
3. E. Shyamala, D/o Late E. Yella Goud, aged about: Not known - Major, Occ: House Wife, Resident of H.No. 4/22A-6, Balaji Nagar, Kurnool City, Kurnool district-518006. R4.
4. E. Annapurna, D/o Late E. Yella Goud, aged about: Not known - Major, Occ: House Wife, Resident of H.No. 4/22A-6, Balaji Nagar, Kurnool City, Kurnool district-518006. R5.
5. Kosigi Shanthi, D/o Late E. Yella Goud, aged about: Not known - Major, Occ: House Wife, Resident of H.No. 4/22A-6, Balaji Nagar, Kurnool City, Kurnool district-518006. R6.
6. E. Lalithamma, W/o Late E. Eswar Goud, aged about: Not known - Major, Occ: House Wife, Resident of H.No. 40/46-3-314, Sai Sadhan Apartment, Venkata Ramana Colony, Kurnool City, Kurnool district-518006. R7.
7. E. Sireesha, @ Ette Sireesha, D/o Late E. Eswar Goud, aged about: Not known - Major, Occ: Unknown, H.No. 40/46-3-314, Sai Sadhan Apartment, Venkata Ramana Colony, Kurnool City, Kurnool district-518006. R8.
8. E. Naveen Kumar Goud, S/o Late E. Eswar Goud, aged about: Not known Major, Occ: Unknown, Resident of H.No. 40/46-3-314, Sai Sadhan Apartment, Venkata Ramana Colony, Kurnool City, Kurnool district-518006. R9.

Whereas in the above numbered suit filed by the Petitioners/Plaintiffs against you seeking enforcement of a Token Agreement of Sale, dated 17.11.2019, and in which an I.A. under Order XXXIX Rules 1 & 2 CPC has also been filed seeking temporary injunction in respect of the properties covered under the said agreement, the notices issued earlier were not duly served. Hence, by order of the Hon'ble Court, service of notices in the above are now being effected by way of publication in the newspaper.
Therefore, you are hereby summoned to appear before the Hon'ble IV Additional District and Sessions Judge-cum-Family Court, Kurnool, either in person or through an Advocate duly instructed, on 06.10.2025 at 10:30 A.M., to answer the claim of the Plaintiffs and to state your objections, if any. Take notice that in default of your appearance on the said date and time, the suit will be heard and decided ex parte against you.

(By order of the Hon'ble Court)

Next date of hearing: 06.10.2025.

SRI B. MOHANA KRISHNA
Advocate for Plaintiffs, Kurnool

ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలి

మాట్లాడుతున్న వలిశెట్టి దామోదర రావు

ప్రజాశక్తి - ఆదోని

ఉద్యోగులకు అందాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు అన్నారు. పట్టణంలోని ఏపీపిటిడి(ఆర్టీసీ) డిపో కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రీజినల్ స్థాయి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదర్ రావు, ప్రధాన కార్యదర్శి నరసయ్య, టిడిపి సీనియర్ నాయకుడు కొంకా ఉమాపతి నాయుడు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ 11వ పిఆర్సిని, 24 నెలల బకాయిలను, డీఏ అరియర్స్ బకాయిలను ప్రభుత్వం చెల్లించకుండా తాత్సారం చేస్తుందని విమర్శించారు. 12వ పిఆర్సి కమిషన్ నియమించడంలో జాప్యం తగదన్నారు. రిటైరైన, మరణించిన ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాడ్యుటి లీవ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసయ్య మాట్లాడుతూ ఉద్యోగులకు వీలినం ముందు నిబంధనల మేరకు పదోన్నతులు ఇవ్వాలని సీఎం గత నెల 28న గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ కిందిస్థాయి అధికారులు జీవో విడుదలలో జాప్యం చేస్తున్నారన్నారు. 6000 మందికి పైగా పదోన్నతి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతం కావాలంటే మూడు వేల కొత్త బస్సులను కొనుగోలు చేసి ఖాళీగా ఉన్న పదివేల పోస్టులను భర్తీ చేయాలన్నారు.

టిడిపి హాయంలోనే ఆర్‌టిసి జీతాలు పెరుగుదల

టిడిపి ప్రభుత్వ ఆహాయాంలోనే ఆర్టీసీ ఉద్యోగులకు 43శాతం ఫిట్మెంట్, తర్వాత 25శాతం ఫిట్మెంట్ ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుదే అన్నారు. ఉచిత బస్సులకు ఉద్యోగులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు భారీ ర్యాలీ చేపట్టారు. ఎన్ఎంయు వైయస్సార్ యూనియన్ నుంచి 30 మంది చేరారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, కడప జోన్ అధ్యక్షుడు కేకే కుమార్, కర్నూలు జిల్లా అధ్యక్షుడు రంగస్వామి, కార్యదర్శి ఏవి రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి వీరేష్, ఓబి నాగరాజు, డిపో అధ్యక్ష, కార్యదర్శులు లక్మన్న, ఉలిగన్న, చాంద్‌బాష, ఎస్.వి కుమార్ పాల్గొన్నారు.

సురవరం సంస్మరణ సభలో మాట్లాడుతున్న రామచంద్రయ్య

చిరస్మరణీయుడు సురవరం

పత్తికొండ సంస్మరణ సభలో నాయకులు

ప్రజాశక్తి-పత్తికొండ

పేద ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన నేత సురవరం సుధాకర్ రెడ్డి అని సిపిఐ కాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అన్నారు. ఆదివారం స్థానిక కన్యకాపరమేశ్వర కళ్యాణ మండపంలో కమ్యూనిస్టు దిగ్గజం సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ సిపిఐ మండల కార్యదర్శి యు. కారుమంచి అధ్యక్షతన నిర్వహించారు. పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, సిపిఎం సీనియర్ నాయకులు రంగారెడ్డి, వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి, శ్రీరాములు, టిడిపి నాయకులు ఆలంకొండ నబి, కడవల సుధాకర్, తిరుపాల్, గురుస్వామి, అశోక్‌కుమార్, వైసిపి నాయకులు రామచంద్రారెడ్డి, సోమశేఖర్, శ్రీరంగడు, కారం నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రాంతి నాయుడు, నాగార్జున ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్స్ కొత్తపల్లి సత్యనారాయణ, కుంపటి నారాయణ, లక్ష్మణస్వామి. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరాముడు, నాగరాజు లు మాట్లాడారు. పి. రామచంద్రయ్య మాట్లాడుతూ సురవరం నిరాడంబరుడు, సహనశీలి, చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించే వారన్నారు. విద్యార్థి దశ నుండే ఉద్యమాలవైపు ఆకర్షితులై ఎఐఎస్ఎఫ్ కర్నూలు నగర కార్యదర్శిగా, జిల్లాకార్యదర్శి, యువజన సంఘం నాయకుడిగా పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతూ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, రెండు పర్యాయాలు నల్గొండ ఎంపిగా సురవరం ఆశేష కృషి చేశారని కొనియాడారు. సురవరం మరణం వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక వాదులకు తీరని లోటన్నారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజాసంఘాల నిర్మాణం, పటిష్టతను బలపరుచుకోవాలని, సురవరం పార్టీ శ్రేణులకు చెప్పేవారని గుర్తు చేశారు. సిపిఐ మండల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణం కాపాడుకోవడం మన బాధ్యత

-ప్రజలకు మొక్కలు పంపిణీ -కె.ఆంజనేయులు,కల్లూరు తహసీల్దార్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పర్యావరణం కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని కల్లూరు తహసీల్దార్ కె. ఆంజనేయులు ప్రజలకు సూచించారు. ఆదివారం కల్లూరు అర్బన్, 35వ వార్డ్, పందిపాడు ఇందిరమ్మ కాలనీలో ఆర్‌జిఎన్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎపిఎస్‌పి రెండో బేటాలియన్ డిఎస్‌పి మహబూబ్ బాషా సహకారంతో ప్రజలకు మొక్కలు పంపిణీ కార్యక్రమం జిల్లా కార్యదర్శి బి.ఆజాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్లూరు తహసీల్దార్ కె ఆంజనేయులు, అడ్వకేట్ రామాంజనేయులు హాజరయ్యారు. తహసీల్దార్ కె.ఆంజనేయులు చేతుల మీదుగా ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. ఇళ్ల ముందు మొక్కలు నాటారు. అనంతరం ఆర్‌జిఎన్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ జిల్లా కమిటీ బృందం, ఇందిరమ్మ కాలనీ కమిటీలు తహసీల్దార్‌ను శాలువా, పూల మొక్కతో ఘనంగా సన్మానించారు. ఆర్‌జిఎన్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ జిల్లా కమిటీ బృందం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నీలం సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు విజయ్‌కుమార్, జిల్లా సభ్యులు నాగేంద్ర, రామాంజనేయులు, నాగరాజు, కాలనీ కమిటీ బృందం శేఖర్‌రెడ్డి, నాగరాజు, అన్వర్ బాషా,షేక్షావలి, మౌలాలి, లింగమూర్తి ఆచారి, సోమేశ్వర్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, మహిళలు కాశమ్మ, శ్రీదేవి, ఈరమ్మ, పార్వతమ్మ, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న సత్యనారాయణ, నీళ్లు పోస్తున్న కల్లూరు తహసీల్దార్

చదువుతోనే ఉజ్వల భవిషత్తు

ప్రజాశక్తి - ఆదోని రూరల్

విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిషత్తు ఉంటుందని జిల్లా రిటైర్డ్ జడ్జి విరుపాక్షా దాత్తత్రేయ గౌడ అన్నారు. శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో ఆపరేటివ్ బ్యాంకు వారి సౌజన్యంతో బ్యాంకు చైర్మన్ రాయచోటి రామయ్య ఆధ్వర్యంలో 23వ ఏడాది బంగారు పతకాల బహూకరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విరూపాక్ష దత్తాత్రేయ గౌడ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే భవిషత్తు లక్ష్యాన్ని ఎన్నుకొని చదువితే జీవితంలో విజయం సాధించవచ్చున్నారు. ఆదోని ప్రాంతంలో బాగా చదివి టాప్ ర్యాంకర్స్ సాధించిన 53 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. కార్యక్రమంలో బిఓఎం ఛైర్మన్ రాయచోటి సుబ్బయ్య, వైస్ ఛైర్మన్ బి. లక్ష్మీనారాయణ శెట్టి, డైరెక్టర్లు కెఆర్. శ్రీనివాసులు, ఎస్. హుస్సేన్ అహ్మద్, ఎస్. సురేష్ గుప్త, జి. ఆంజనేయులు, ఆర్ ఎం. విరూపాక్షి రెడ్డి, ఎం. సుధాకర్ బాబు, బి. అశ్వద్ధ నారాయణశెట్టి, బ్యాంకు అసిస్టెంటే సిఈఓ మాధవరావు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి : ఎంపిపి

ప్రజాశక్తి - చిప్పగిరి : ఆలూరు మండలం మనేకుర్తి గ్రామంలో భక్త కనకదాసు విగ్రహంపై దాడి చేసిన దుండగులను వారిని కఠినంగా శిక్షించాలని ఎంపిపి జూటూరు హేమలత, వైసీపీ కన్వీనర్ జూటూరు మారయ్య అన్నారు. ఆదివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో భక్త కనకదాసు విగ్రహంపై దాడి జరగడం విచారకరమన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు కొంత మంది ఇలా చేస్తున్నారన్నారు. దుండగులను కఠినంగా శిక్షించి బుద్ధి చెప్పాలన్నారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం గాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్



సిఎం సహాయ నిధి చెక్కులను కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదివారం పంపిణీ చేశారు. కోడుమూరు టౌన్‌కి చెందిన ఎల్లూరు కృష్ణ మోహన్ శెట్టి అనారోగ్య కారణాలతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున వారు సహాయం కోసం కోడుమూరు ఎమ్మెల్యేని సంప్రదించగా సిఎంఆర్ఎఫ్ పథకం కింద రూ. 1,88,386లను ప్రభుత్వం మంజూరు చేసింది. గూడూరు మండలం ఖానాపురం గ్రామానికి చెందిన షేక్ మిన్నెల ఖాజా హుస్సేన్ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ఆయనకు రూ.1,44,410 చెక్కును ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ మేరకు ఇరువురికి వేర్వేరుగా చెక్కులను ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు. చెక్కును తీసుకున్న బాధితులు సీఎం నారా చంద్రబాబు నాయుడుకి, డి. విష్ణువర్ధన్ రెడ్డికి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి కృతజ్ఞతలు తెలిపారు

సాహిత్యం సమాజాన్ని మార్చే ఆయుధం అవ్వాలి

- రిటైర్డ్ డిజిపి కొత్తకోట శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

సాహిత్యమే సమాజాన్ని మార్చే ఆయుధమని సామాజిక మార్పు దిశగా ఇకమీదట కలంపోరు చేస్తానని తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ డిజిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కర్నూలు నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో ఆయన రచించిన పుంజుతోక క్యాక్ టెయిల్ కవితలను సంపుటిని ఆయన తల్లిదండ్రులు కొత్తకోట చిన్నసత్యనారాయణ రెడ్డి, కృష్ణవేణిలు ఆవిష్కరించారు. సభాధ్యక్షులుగా కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య వ్యవహరించారు. భాషా సాహిత్యాలపై సాధికారత ఉన్నప్పటికీ పుస్తకాన్ని తీసుకొచ్చే ప్రయత్నాలు చేయలేదని ఇకమీదట సాహిత్య జీవితం సాగిస్తానని ముఖ్యంగా సాహిత్యంలోకి యువత రావాలని యువత ద్వారానే మార్పు సాధించవచ్చు అని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రవీంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ జి పుల్లయ్య మాట్లాడుతూ కవిత్వం ఆకట్టుకుంటున్నదని కవిత్వం ద్వారా కవులు సమాజానికి ఎంతో సేవ చేస్తారని అన్నారు. పుస్తకాన్ని డాక్టర్ కర్నాటి చంద్రమౌళిని సమీక్షిస్తూ కవిత్వం చదువుతున్న సేపు చైతన్యం కలిగిస్తున్నదని సామాజిక మార్పు దిశగా ప్రయాణం చేస్తున్నదని అన్నారు. డాక్టర్ హరికిషన్ మాట్లాడుతూ సాహిత్య లోకంలో పోలీస్ అధికారులు చాలా తక్కువగా ఉంటారని సమాజం గురించి ఆలోచించే సమయం దొరకడం గొప్ప విషయమని దాన్ని అక్షరీకరించడం అరుదైన విషయం అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ మాట్లాడుతూ కవి జీవిత పర్యంతం విలువలతోనే ప్రయాణం చేశాడని జీవితాంతం విలువలను నిలుపుకోవడం తన నిబద్ధతగల జీవితానికి సంకేతం అని అన్నారు. కవిత్వానికి మానవీయరంగుల అధ్యరని కవిత్వ ప్రయాణం అంతా మనిషి కేంద్రంగా సాగుతుందని మనిషిని ఉన్నత స్థానంలో నిలబెట్టి సమాజాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ కవిత్వం ఎత్తుగడల ప్రధానంగా సాగుతుందని ఇందులోని కవితలన్నీ నవీన సమాజాన్ని కాంక్షిస్తాయని అన్నారు. ప్రాపంచిక దక్పథం సామాజిక స్పృహ చైతన్యంతో కూడిన ఈ కవిత్వం వర్తమాన సాహిత్యాన్ని అన్నారు. కవి ఉద్యోగ జీవితంలోనే కాక సాహిత్య జీవితంలోను కూడా అంకితభావంతో కృషి చేస్తున్నారని ఈ కవిత్వం ద్వారా అర్థమవుతుందని అన్నారు. కవి జీవన రేఖల్ని రవీంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పి.బి సుబ్బయ్య పరిచయం చేశారు. సభలో ఆయన రాసిన కొన్ని కవితల్ని పద్యాలుగా కళాక్షేత్రం కార్యకర్తలు నంది అవార్డు గ్రహీత మహమ్మద్ మియా, బాల వెంకటేశ్వర్లు ఆలపించారు. సభలో పోలీస్ శాఖకు చెందిన అధికారులు శ్రీనాథ్ రెడ్డి, కష్ణారెడ్డి, పార్థసారథి, కవులు చౌశా, కేపీఎస్ శర్మ కళాక్షేత్రం కార్యదర్శి యాగంటేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.సభకు ముందు అతిథులు జ్యోతి ప్రజ్వలన చేయగా సభ అనంతరం కవిని ఘనంగా సత్కరించారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్కరిస్తున్న అతిథులు జి.పుల్లయ్య , కె.మోహన్, పిబివి సుబ్బయ్య, తదితరులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి- దేవనకొండ

1989-90 సంవత్సరానికి చెందిన10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం దేవనకొండ క్రాస్‌రోడ్ లోని ఆర్‌ఆర్ ఫంక్షన్ హాలులో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉద్యోగాల, వ్యాపారాల రిత్యా వివిధ ప్రాంతాల్లో నివాసాలు ఉండి ఒక చోటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరి బాగోగులు ఒకరు తెలుసుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.